ప్రజాశక్తి
బుధవారం 26 జులై 2023 8 పేజీలు
తిరుపతి చిత్తూరు



# కో(తి)నలేం..!

- బియ్యం ధరలకు రెక్కలు
- కర్నూలు మసూరి 30 కిలోలు రూ.1750
- మూడు నెలల్లో రూ.350 పెరుగుదల
- దిగుబడి తగ్గడమే కారణమంటున్న వ్యాపారులు

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

ఇకపై ప్రతి ఇంట్లోనూ రెండు కుండలు వండాల్సిందే.. ఒకటి రేషన్ బియ్యం పెద్దలకు మాత్రమే.. ఎందుకంటే ఈ బియ్యంతో వండిన అన్నం పిల్లలు తినలేని పరిస్థితి.. పిల్లల కోసం సోనామసూరి బియ్యం.. సోనామసూరి బియ్యమే అందరూ తినాలంటే వచ్చే అరకొర జీతాలతో అయ్యే పరిస్థితి లేదు... 'ఏం కొనేటట్టు లేదు... ఏం తినేటట్టు లేదు..' ఏ ధరలు ఎందుకు పెరుగుతున్నాయో, కారణాలేంటో చెప్పే దిక్కులేదు.. ధరలు మాత్రం పెరుగుతూనే పోతున్నాయి.. నిన్న మొన్నటివరకూ 26 కేజీల బియ్యం బస్తా 1200 ఉండేది. ప్రస్తుతం ఏకంగా రూ.1500కు చేరుకుంది.. కర్నూలు సోనా మసూరి 30 కిలోల బస్తా రూ.1750. కిలో దాదాపు 60 రూపాయలు పలుకుతోంది. దిగుబడి తగ్గడం వల్లనే ధరలు పెరిగాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. చెత్తపన్నులు, ఆస్తిపన్నులు, విద్యుత్ ఛార్జీల భారంతో అల్లాడుతున్న ప్రజానీకంపై పెట్రోల్, డీజిల్ ధరలు నడ్డివిరిచాయి. ప్రస్తుతం బియ్యం ఏం తక్కువ కాదంటూ ఏకంగా ఉట్టి ఎక్కి కూర్చుంది. ఈ ప్రభావం హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపైనా పడనుంది. వాటి ధరలనూ పెంచేసి వినియోగదారులపైనే ఆ భారమూ వేయనున్నారు.

బియ్యం ధరలు ఆకాశన్నంటుతున్నాయి. సామాన్యునికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది మార్చినెలలో 26కేజీల బియ్యం బస్తా 1200 రూపాయిలు ఉండగా, ఏప్రిల్‌లో 26 కేజీల బియ్యం బస్తా 1450కి

2లో

# మణిపూర్‌లో మారణకాండను ఆపండి

**ఉమ్మడి జిల్లాలో సిపిఎం ప్రజాసంఘాల నిరసన హోరు**

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్, చిత్తూరు అర్బన్**

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను, మారణకాండను ఆపాలని, మహిళలపై జరుగుతున్న హత్యలను, అత్యాచారాలను అరికట్టి శాంతిని నెలకొల్పాలని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిరసనలు హోరెత్తాయి. సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చిత్తూరులో మానవహారం నిర్వహించారు. తిరుపతిలో నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.

తిరుపతిలో..

సుందరయ్యనగర్‌లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా జరిగింది. నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.జయంతి, పి.సాయిలక్ష్మి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేంద్ర, రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి రెండు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, అల్లర్లు సృష్టిస్తూ హింసను తారాస్థాయికి తీసుకెళ్లిందని విమర్శించారు. దాదాపు 300 మంది హత్యకు గురయ్యారని, సజీవ దహనం అయ్యారని వాపోయారు. ఈ ఘటనలపై రాష్ట్రపతి, ప్రధానమంత్రి స్పందించకపోవడం బాధాకరమన్నారు. నేతలు ఎన్‌డి శ్రీనివాసులు, ఆర్.మల్లికార్జునరావు, రామ్మూర్తి, రాజు, రఘు, ఉమాపతి, సోము, చరణ్, ఉదయ్, సురేష్, వికాస్, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

చిత్తూరులో..

చిత్తూరులో హైవేలో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.చైతన్య, కె.,సురేంద్రన్, ఉపాధ్యక్షులు వాడా గంగరాజు, రైతుసంఘం అధ్యక్షులు హరి నాయకత్వం వహించారు. వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో నాగా, కుకి ఆదివాసిలపై జరుగుతున్న మారణహోమాన్ని ఆపాలని, ఇద్దరు మహిళలను

2లో

## ఉమ్మడి జిల్లాల్లో 'ముసురు వాన'

తూర్పు మండలాల్లో 'ఆరంజ్ అలర్ట్'

2లో

## విద్యాసంస్థల బంద్ సక్సెస్

3లో

## ఉమ్మడి జిల్లాల్లో 'ముసురు వాన'

### తూర్పు మండలాల్లో 'ఆరంజ్ అలర్ట్'

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడడంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 48 గంటల్లో రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యింది. సోమ, మంగళవారాల్లో జిల్లాలో ముసురువాన పట్టుకుంది. తూర్పు మండలాలకు 'ఆరంజ్ అలర్ట్'ను కలెక్టర్ వెంకట రమణారెడ్డి ప్రకటించారు. మత్స్యకారులు, రైతులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల వరకూ తిరుపతి జిల్లాలో బాలాయపల్లిలో 14.8 మిల్లీమీటర్లు, రేణిగుంటలో 13.8 మిల్లీమీటర్లు, సూళ్లూరుపేట 12.2 మిల్లీమీటర్లు, నాగలాపురం 12.2 మిల్లీమీటర్లు, పిచ్చాటూరు 11 మిల్లీమీటర్లు, డక్కిలి 10 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయ్యింది. చిన్నగొట్టిగల్లు, రామచంద్రాపురం, కెవిబిపురం, యర్రావారిపాలెంలలో అత్యల్పంగా ఒక్కశాతం నమోదయ్యింది. పాకాలలో వర్షం పడలేదు. మొత్తం 216.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యిందని వాతావరణశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

### రైతులకు అందుబాటులో

## మామిడి మార్కెట్ యార్డు : జెసి

మార్కెట్ యార్డు స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు

**ప్రజాశక్తి- వికోట:** కుప్పం ప్రాంత రైతులకు రాబోవు మామిడి సీజన్‌కు నూతనంగా నిర్మించనున్న మార్కెట్ యార్డు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వి.కోట మండలం, కొంగాటం గ్రామపంచాయతీ శివునికుప్పంలో గతంలో మామిడి మార్కెట్ యార్డు కొరకు 8.09ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం చిత్తూరు జిల్లా సంయుక్త కలెక్టర్, అడిషనల్ జిల్లా మెజిస్ట్రేట్, పలమనేర్ ఆర్‌డిఓ శేషయ్య మార్కెట్ యార్డు కొరకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు, రైతులకు మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డిని జెసి ఆదేశించారు. వీరి వెంట వికోట తహశీల్దార్ చిట్టిబాబు, కొంగాటం గ్రామ పంచాయతీ సర్పంచ్ అనిత జయరామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ పలమనేరు ఉపాధ్యక్షులు పుష్పలత ఆంజనేయులు, సభ్యులు నారాయణ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వీణా, యార్డు కార్యదర్శి వి.సంజీవ కుమార్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే సంక్షేమ ఫలాలు

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** రాష్ట్రంలో ప్రజాపాలన అమలవుతోందని, సంక్షేమ పథకాల ఫలాలు ప్రజల చెంతకే వచ్చి చేరుతున్నాయని నగర మేయర్ ఎస్.అముద అన్నారు. మంగళవారం నగరంలోని 39వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ, మేయర్ ఎస్.అముద పాల్గొని లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. మేయర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్రంలో లక్షల మంది లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డి, నగరపాలక, రెవెన్యూ అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొ(తి)నలేం...!

(మొదటి పేజీ తరువాయి)

పెరిగింది. సన్నరకం బియ్యం కిలో రూ60 మార్కెట్‌లో లభిస్తోంది. మూడునెలల కాలంలో బియ్యం బస్తాపై 350రూపాయిలు పెరిగింది. కర్నూల్ సోనామసూరి బియ్యం వంద కిలోలు రూ 6,800 ధర పలుకుతోంది. రైతు గడపదాటిన తరువాత ధాన్యం ధర అమాంతంగా పెరిగి బియ్యం రూపంలో రెక్కలొస్తున్నాయి. వ్యాపారులు, మిల్లర్లు పెద్ద ఎత్తున్న ధాన్యాన్ని నిల్వచేసి కృత్రిమ కొరత సృష్టించి ధర పెంచేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. గత ఏడాది ఖరీఫ్ పంట కోత దశలో ధాన్యం వర్షాలకు దెబ్బతినడం, సన్నరకాల ఎగుమతులు బాగుండడంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు బిపిటి76 కిలోల ధాన్యం బస్తా ఏప్రిల్‌నెలలో రూ 2350-2500వరకు ఉండేది. ఇపుడు 2850-నుంచి 3000వేల వరకు ధర పలుకుతుంది. బిపిటి పాటు మరో రెండు రకాల సన్నబియ్యం ధాన్యానికి డిమాండ్ ఉంది. రబీలో వస్తున్న ధాన్యాన్ని ఆవిరి ద్వారా తేమశాతం తగ్గించి మర పట్టించిన కిల్లోబియ్యం ఇపుడు రూ 52కు విక్రయిస్తున్నారు. పాత బియ్యానికి డిమాండ్ ఉండడంతో కొందరు ఆవిరితో మర పట్టించిన బియ్యాన్ని కలిపి విక్రయిస్తున్నారు. వివిధ బ్రాండ్ల పేరుతో ఆకర్షణీయమైన సంచుల్లో నింపి ధరలు పెంచి అమ్మేస్తున్నారు.

### కేంద్రం నిర్ణయంతో ధరలు పెరుగుదల

మార్కెట్‌లో బియ్యం విక్రయిస్తున్న కంపెనీలు పన్నుల ఉపశమనం పొందడానికి 26కిలోలు, 30కిలోలు బస్తాలను అందుబాటులోకి తెచ్చాయి. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం 25కేజిల వరకు బ్రాండ్లతో అమ్ముతున్న బియ్యాన్నికి పన్ను వసూలు చేస్తున్నారు. 25కిలోలు దాటితే పన్ను ఉండదు. దీనిని దృష్టిలో ఉంచుకొన్ని వ్యాపారులు 26కేజీల బస్తాలను విక్రయిస్తున్నారు. 26కిలోల సన్నబియ్యం బస్తా ఏప్రిల్‌లో 1400రూపాయిలు ఉంటే ఇపుడు తిరుపతి డీమార్టులో 1750రూపాయిలు ధర పలుకుతోంది. 26కిలోల బస్తా ఏప్రిల్‌లో 1320రూపాయిలు ఉంటే ఇపుడు 1500రూపాయిలు అమ్ముతున్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి రూ 2చొప్పున పెరుగుతూ ఇపుడు కిలో బియ్యం రూ 52నుంచి రూ 60తోపాటు రూ 62రూపాయిలకూ బియ్యం అమ్ముతున్నారు . ఈఏడాది చివరిలోపు కిలో బియ్యం రూ 70రూపాయిలకు అమ్మినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదు. గత ఏడాది వర్షాలు లేకపోవడం వల్ల ధాన్యం దెబ్బతిందని, నిల్వలు లేవని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పండిన సన్నరకాల ధాన్యంలో 55శాతం వరకు తమిళనాడుకు రవాణా అయ్యిందని, చిత్తూరు, నెల్లూరు ప్రాంతాలనుంచి కొంత తెలంగాణలోని మిర్యాలగూడ మిల్లర్లు కొనుగోలు చేసి విదేశాలకు ఎగుమతి చేశారు. విశాఖపట్నం వంటి నగరాలకు జిల్లా నుంచి సన్నబియ్యం రవాణా అవుతోంది. గత పదేళ్లలో లేనంతగా రికార్డు స్థాయి ధరలు పెరిగాయి. ప్రతికుటుంబంపై సగటున నెలకు 26కిల్లోలు బియ్యం బస్తా కొనుగోలు చేయాల్సి రావడంతో నెలకు రూ 200నుంచి 400వరకు అదనంగా చెల్లించాల్సి వస్తుందని సన్నరకాల బియ్యంకు ఉన్న డిమాండ్ తో మిగత వాటిపై కూడా ధరలు పెరిగాయి. కొత్తగా వచ్చిన స్టీమ్ బియ్యం కూడా కిలో రూ 45నుంచి 48పలుకుతుంది. బియ్యం ధరలు పెరగడంతో వాటి ఉప ఉత్పత్తులు నూకలు, తవుడు ధరలు పెరిగాయి. వీటిమీద ఆధారపడి దాణా తయారీ యూనిట్లపై పడిన భారాన్ని తాజాగా కోనుగోలు దారులకు బదలాయిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో వ్యాపారులు పెద్ద ఎత్తున నిల్వచేసిన ధాన్యాన్ని మార్కెట్‌లో తీసుకురాగలిగితే ధరలు అదుపు చేయవచ్చన్నది వాస్తవం. ఈ ప్రభుత్వాలకు ధరల స్థిరీకరణ ఊసే లేదు.

# మణిపూర్‌లో మారణకాండను ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ అమానవీయ సంఘటన పట్ల సుప్రీం కోర్టు సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారిచేయడమే కాక తామే రంగంలోకి దిగుతామని ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ మూడు నెలల కాలంలో 164 మంది చనిపోయారని, 300కు పైగా చర్చిలు నేలమట్టం చేశారన్నారు. ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు గిరిధర్ గుప్తా, జ్యోతి, గోవిందు, మహిళా సంఘం నాయకురాలు చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**పుంగనూరులో..** మణిపూర్ ఘటనను ప్రియాంక సేవాదళ్ అధ్యక్షులు సబ్జాద్‌బాషా ఓ ప్రకటనలో ఖండించారు. మణిపూర్‌లో బిజెపి పాలన కొనసాగుతోందని, బాధ్యతగా ప్రవర్తించాల్సిన పాలకులు నిర్లక్ష్యంగా ఉండటం వల్లే మణిపూర్‌లు మంటలు చెలరేగుతున్నాయని విమర్శించారు.

**సిపిఐ ఆధ్వర్యంలో..** మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలపై జరిగిన సంఘటనకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో చిత్తూరు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు పాల్గొన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సురేంద్రనాథ్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు విజయకుమార్ ఆధ్వర్యంలో దర్గా సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. గూడూరులో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాయకులు శశి, కాలేషా, చంద్రయ్య పాల్గొన్నారు.

### యుటిఎఫ్ నిరసన

**చిత్తూరుఅర్బన్:** చిత్తూరు జిల్లా కేంద్రంలో ఉన్న గాంధీ విగ్రహం సర్కిల్ వద్ద జోరువానలో మణిపూర్ బాధితులకు సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు జీవి.రమణ, రెహానా బేగం, రెడ్డెప్ప నాయుడు, కె.శేఖర్, పార్థసారథి, సారథి, శ్రీరాములు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో..

# ఆగని గజదాడులు

### నష్టపరిహారం అందించాలని రైతుల డిమాండ్

**ప్రజాశక్తి- వి.కోట:**

మండల పరిధిలోని అటవీ సరిహద్దు ప్రాంతమైన మద్దిమాకులపల్లిలోని పంటపొలాలపై గత మూడు రోజులుగా ఏనుగుల దాడులు కొనసాగుతున్నాయి. ముదరందొడ్డి పంచాయతీ మద్దిమాకులపల్లె గ్రామ శివారుల్లోని అటవీ ప్రాంతంలో 14 ఏనుగుల గుంపు పంటపొలాలపై దాడులకు పాల్పడుతున్నాయి. సోమవారం అర్ధరాత్రి అటవీ ప్రాంతం నుంచి ఏనుగుల గుంపు పంటపొలాల్లోకి చొరబడి అరటి, మామిడి, మొక్కజొన్న, బొప్పాయి తోటలను తిని, తొక్కి పూర్తిగా నాశనం చేశాయి. ఉదయం రైతులు పొలాల వద్దకు వెళ్లి చూడగా పంటలు మొత్తం పూర్తిగా ధ్వంసం కావడంతో బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అలాగే రైతులు రాజగోపాల్ గౌడుకు చెందిన మొక్కజొన్న, గోవిందప్పకు చెందిన మామిడి, సుబ్రమణ్యంకు చెందిన బొప్పాయి, రామకృష్ణారెడ్డికి చెందిన అరటి, కృష్ణమూర్తికి చెందిన స్వీట్ కార్న్‌తో పాటు మరో ఐదుగురికి చెందిన పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పంట నష్టాన్ని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు డిఆర్‌ఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు పంట పొలాల మీదకు రాకుండా కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈదాడుల్లో నష్టపోయిన పంటకు ప్రభుత్వం నుండి పరిహారం అందించాలని బాధిత రైతులు వాపోయారు.

పంట నష్టాన్ని పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

## ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు ప్రారంభం

### ఉద్యాన పంటలకు బెంగళూరులో మంచి డిమాండ్ : కలెక్టర్

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ఉద్యాన రైతులను ప్రోత్సహించడంలో భాగంగా జిల్లాలో బైరెడ్డిపల్లి, గంగవరం, సోమలలో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం రూ.110 కోట్లతో 20ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్‌లను తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. జిల్లా సచివాలయం నుండి ఈకార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, రాష్ట్ర విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి, ఎఫ్‌పిఓలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరిస్తూ జిల్లాలో ఉద్యానపంట సాగుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని, ఉద్యాన రైతులు పండించిన పంటకు జిల్లాకు అతి సమీపంలో గల బెంగళూరులో మార్కెటింగ్‌కు మంచి డిమాండ్ ఉన్నదని, గంగవరం, బైరెడ్డిపల్లి, సోమలలో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్‌లను ప్రారంభించుకున్నామని తెలిపారు. ఒక్కొక్క పిపిసి ద్వారా వెయ్యిమంది ఉద్యాన రైతులు లబ్ధి పొందనున్నారని, గంగవరం, బైరెడ్డిపల్లి, సోమలలో గల ఒక్కొక్క ఎఫ్‌పిఓల ద్వారా ప్రస్తుతం దాదాపు 500మంది రైతులు రిజిస్టర్ అయి ఉన్నారని, రానున్న కాలంలో ఇంకా అధిక సంఖ్యలో రైతులు లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు పంట పండించిన అనంతరం వాటిని నిల్వ చేసుకునేందుకు, మార్కెటింగ్‌కు వీలుగా జిల్లాలో 64 ఆర్‌బికెలకు అనుసంధానంగా ఒక్కొక్క కలెక్షన్ సెంటర్ రూ.15లక్షలతో మొత్తం 17 కలెక్షన్ సెంటర్లను రూ.2.55కోట్లతో నిర్మించడం జరిగిందన్నారు. వీటి ద్వారా పండ్లు, కూరగాయలు పండించే 6,827 మంది రైతులు లబ్ధి పొందడం జరుగుతుందని, రిలయన్స్, మోర్ వంటి వ్యాపార సంస్థల ద్వారా మార్కెటింగ్ కు అవకాశం కల్పించడం జరుగుతున్నదని, మరో 2 కలెక్షన్ సెంటర్ల నిర్మాణం త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. పలమనేరు ఎంఎల్‌ఏ మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి, గంగవరం మండలాలలో ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, దీని ద్వారా దాదాపు 2వేల మంది ఉద్యాన రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి పొందనున్నారని తెలిపారు. ప్రతి రోజూ దాదాపు 225 టన్నుల పండ్లు, కూరగాయలు పలమనేరు నుండి పక్క రాష్ట్రాలకు ఎగుమతి అవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో బీన్స్, టమోటా, బంగాళాదుంప, వంకాయ, టమోటా, బెండకాయ, బీరకాయ, ముల్లంగి వంటి 20రకాల పంటలు పండిస్తున్నాయని, వి.కోటలో అదనంగా ఒక ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని మండల రైతుల తరపున ఎంఎల్‌ఏ సిఎంని కోరారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

**ప్రజాశక్తి-రేణిగుంట:** రేణిగుంట మండలం మల్లవరం పంచాయతీ వద్ద సోమవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళ మతి చెందిన సంఘటన జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మల్లవరం వంతెన వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని సుమారు 47 సంవత్సరాలు కలిగిన మహిళ మతి చెందింది. రేణిగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని తిరుపతి రుయాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మామపై అల్లుడు దాడి

**ప్రజాశక్తి -బాలాయపల్లి:** మామపై అల్లుడు రాడ్డుతో దాడి చేసి గాయపరిచిన సంఘటన మండలంలోని గొల్లగుంట గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు కథనం మేరకు.. నెల్లూరు పట్టణానికి చెందిన కృష్ణయ్య కుమార్తెను బాలాయపల్లి మండలం గొల్లగుంట గ్రామానికి చెందిన చలంకి ఇచ్చి వివాహం చేశాడు. కొంత కాలం క్రితం భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవి. విషయం తండ్రికి తెలియడంతో అల్లుడు చలంను కష్ణయ్య మందలించాడు. కుమార్తెను చూసేందుకు నెల్లూరు నుంచి మంగళవారం గొల్లగుంట గ్రామానికి వచ్చాడు. ఇదే అదునుగా చూసుకొని అల్లుడు చలం రాడ్డుతో తలపై కొట్టడంతోమ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులకు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలాయపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## వరకట్న వేధింపులపై ఫిర్యాదు

**ప్రజాశక్తి-సోమల:** సోమల పంచాయతీ పరిధిలోని భారతం మిట్ట గ్రామానికి చెందిన దేరంగుల రోజా (28), కిరణ్ కుమార్ ఇరువురు 2021 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇటీవల కాలంలో రోజా భర్త, అత్త, మామ ముగ్గురు కలిసి వరకట్నం తీసుకురాకుండా ప్రేమించి వివాహం చేసుకున్నావని, కట్నం తీసుకురావాలని మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తూ ఇంటి నుంచి గెంటి వేశారని మంగళవారం రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ నాగేష్ తెలిపారు.

## దాడి కేసులో ...

**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని ఆవులపల్లె పంచాయతీ ఎగువ మాలపల్లె గ్రామానికి చెందిన పల్లవికి ఆరు సంవత్సరాల క్రితం గంగవరం మండలం గుండుగల్లు గ్రామానికి చెందిన ఆరెప్ప రెండవ కుమారుడు రెడ్డప్పతో వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు, కుమార్తె సంతానం. మూడవ కాన్పుకు పల్లవి పుట్టింటికి వెళ్ళగా పల్లవి అన్న హరిబాబు ఆరెప్పకు ఫోన్ చేసి మనవరాలికి ఆరోగ్యం సరిగా లేనందున తీసుకువెళ్ళమని చెప్పాడు. దీంతో ఆరెప్ప, అతని భార్య, ఇద్దరు కుమారులు కలిసి ఎగువమాల పల్లెకు వచ్చి తమ మనవరాలిని పంపించమని అడగగా పల్లవి అన్న హరిబాబు, చిన్నాన్న వెంకటప్ప, పిన్నమ్మ నాగరత్నమ్మ ముగ్గురు కలిసి ఆరెప్పను తలపై రాయితో కొట్టి గాయపరిచారు. వెంకటప్ప కట్టెతో ఆరెప్ప తొడపై గాయమయ్యేలా కొట్టడంతో ఆరెప్ప పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు స్టేట్మెంట్ రికార్డు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెడ్ కానిస్టేబుల్ దేవరాజులు తెలిపారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ప్రజాశక్తి-క్యాంపస్:** తిరుపతిలోని ప్రైవేట్ స్కూల్, కాలేజ్, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ కు మద్దతు తెలపడంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా బంద్ విజయవంతమైంది. టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి, పిఆర్ఎస్ఎఫ్ నాయకులు సుంకు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని అభివద్ధి చేయడానికి, విద్యార్థుల సమస్యలను పరిష్కారం కోసం బంద్‌కి పిలుపునిస్తే రాష్ట్రంలో అక్రమ అరెస్టులు చేయడం జగన్ ప్రభుత్వానికి బుద్ధిలేదన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రామకష్ణ, నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, వర్సిటీ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు సుందర్, జిల్లా నాయకులు ప్రవీణ్,నవీన్,చంద్ర నాయక్, వేణు, సురేంద్ర,తేజ, హరి, ప్రసాద్, శంకర్,సురేష్ నాయక్,ప్రీతి, నాగేంద్ర పిఆర్ఎస్ఎఫ్ నాయకులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**గూడూరు :** గూడూరు నియోజకవర్గంలో ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర విద్యార్థి సమైక్య పిలుపు మేరకు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ అసనాపురం వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశి కుమార్ ఆధ్వర్యంలో గూడూరులో బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్, హేమంత్, మురళి, ఏడుకొండలు, దావూద్, సుమంత్ నాయుడు, ప్రశాంత్ , శ్రీకాంత్, శశి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**పుత్తూరు టౌన్:** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. పుత్తూరు డివిజన్ సమితి పట్టణ అధ్యక్షులు సాయికిరణ్, కార్యదర్శి బాబి ఆధ్వర్యంలో బంద్ జరిగింది. ఏఐఎస్ఎఫ్ నాయకులు దిలీప్, అఖిల్ ,సాయి, రవితేజ, సందీప్, లారెన్స్ , అభి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

**నగరి:** రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ నగరి పట్టణ అధ్యక్షులు బాషా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని విరమించుకోవాలని, ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగరి నియోజకవర్గ ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్ కుమార్, హరీష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి కష్ణ, బాషా, తేజు, గుణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పుంగనూరు:** వైసీపీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా పుంగనూరులో బంద్‌ను పూర్తి స్థాయి నిర్వహించమని ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ మున్నా తెలిపారు. రాష్ట్ర విద్యార్థి సంఘాలు పులుపు మేరకు విద్యాసంస్థల బంద్ పుంగనూరులో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రేవంత్, కిషోర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు చెన్నకేశవ, మునీర్ మహమ్మద్ భాష, నాగరాజా పాల్గొన్నారు.

**పలమనేరు:** విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విజయవంతంగా మంగళవారం ముగిసింది. పలమనేరు పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు స్వచ్ఛందంగా విద్యార్థులకు సెలవు ప్రకటించారు. కార్యక్రమంలో తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షులు యస్ మురళి, పట్టణ అధ్యక్షులు నదీమ్, సురేష్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్ట్ చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. చిత్తూరు రూరల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలు.. మంగళవారం మండలంలోని టేకుమందగ్ర క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా వేపనపల్లి గ్రామానికి చెందిన జగన్నాథం తన ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం 48 టెట్రా ప్యాకెట్లు తరలిస్తూ పట్టుబడ్డాడు. దీంతో అతన్ని అదుపులో తీసుకొని విచారించగా కర్ణాటక మద్యాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు అంగీకరించాడు. అనంతరం పోలీసులు అతనిపై అక్రమ మద్యం రవాణా కేసు నమోదు చేసి కోర్టుకు తరలించగా కోర్టు అతనికి రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై మోహన్ బాబు, హెడ్ కానిస్టేబుల్ కష్ణకుమారి, సుబ్రహ్మణ్యం గౌడ్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## లేగదూడ మృతి

**ప్రజాశక్తి-వి.కోట:** అనంతపురం గ్రామ సమీపంలోని పంట పొలాల వద్ద రైతు వెంకటేష్ పశువుల కొట్టం ఏర్పరచుకున్నాడు. సోమవారం రాత్రి ఓ హైనా పశువులపై దాడికి పాల్పడి ఓ దూడను చంపి కొంత తినింది. రైతు మంగళవారం ఉదయం వెళ్లి చూసేసరికి రెండు దూడలు భయంతో బిక్కుబిక్కు మంటుండగా సమీపంలోనే మరో దూడను చంపి కొంతమేర తిని వదిలేసిన కళేబరం కనిపించింది. హనుమంతనగర్, అనంతపురం, గెస్తింపల్లి, పాపేపల్లి జగనన్న లేఔట్ల మధ్యలో రోజూ ప్రజలు వివిధ పనులు చేసుకుని తమ జీవనం సాగిస్తుంటారు. సమాచారం అందుకున్న అటవీ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని అది చిరుత పులి దాడి కాదని హైనాల పని అని విచారిస్తున్నామన్నారు. సమీప గ్రామాల ప్రజలు, రైతులు రాత్రి వేళల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులు సూచించారు.

**In The Court of The Principal Junior Civil Judge : Gudur**
**O.S.No. 51 / 2022**
**Kadiyala Rangaiah Naidu** - Plaintiff
Vs
**Tummala Mohan Naidu** - Defendant
**Notice to Defendant**
**Tummala Mohan Naidu,** S/o **Ramanjula Naidu,** Residing at Kondapuram Village, Vakadu Mandal, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో ప్రామిసరి నోటు బాకీ రాబట్టు కొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తేది: 21-8-2023** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥ లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
**చెన్నమనేని మురళి,** బి.ఎ., ఎల్.ఎల్.బి.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.
సెల్: **80194 01828**

## పాస్ పోర్టు పోయినది

సజ్జా వెంకటేష్, తండ్రి సజ్జా శ్రీహరి, డోర్ నెం. 2-138, వెంకటేశ్వరస్వామిగుడి వీధి, బంగారుపేట, వెంకటగిరి, తిరుపతిజిల్లా. నాకు సంబంధించిన పాస్‌పోర్టు నెం. T3242364 ఇంటి నుండి తహసిల్దార్ కార్యాలయంకు ఆటోలో వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు కింది ఫోన్ నెం.కు **9550892661** ఫోన్ చేయగలరని మనవి.

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE - PILER**
**O.S.NO. 3 / 2020**
Sri Muthamsetti Venkatarathanam ......Plaintiff
Vs
Sri M. Nagaraja @ Nagarajaiah ......Defendant
**Suit summons to Defendant**
To, M. Nagaraja @ Nagarajaiah, S/o Mukku Rajanna, Correspondent, Vidya Vihar High school, TB Road, Greamspet, Chittoor town, Residence Address D.No. 15-2810/1, Bharath Nagar, 1st cross, Gremspet, Chittoor post & Town, Chittoor Dist. Cell No. 9440711781.
The above plaintiff has filed the above O.S.No.3 of 2020 for recovery of the suit amount along with interest and costs and the same is posted to 08-08-2023 for your appearance before the above said court at 10.00 A.M to answer thesuit either in person or by pleader, failing which the suit will be decided ex-parte in your absence according to law.
" By order of court"
**Sri Y. Rajendra Babu, B.A, L.L.B,**
**Advocate for plaintiff**
**Piler- 517214**

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE - PILER**
**I.A.No. 50 of 2021, O.S.NO. 3 of 2020**
Muthamsetti Venkatarathanam ......Petitioner/Plaintiff
Vs
M. Nagaraja @ Nagarajaiah ......Respondent / Defendant
**Notice to Respondent**
To, M. Nagaraja @ Nagarajaiah, S/o Mukku Rajanna, Correspondent, Vidya Vihar High school, TB Road, Greamspet, Chittoor town, Residence Address D.No. 15-2810/1, Bharath Nagar, 1st cross, Gremspet, Chittoor post & Town, Chittoor Dist. Cell No. 9440711781.
The above petitioner/Plaintiff has filed the above I.A.No. 50 of 2021 in O.S.No.3 of 2020 for attachment of the petition schedule property and the same is posted to 08-08-2023 for your appearance before the above said court at 10.00 A.M to answer the petition either in person or by pleader, failing which the suit will be decided ex-parte in your absence according to law.
" By order of court"
**Sri Y. Rajendra Babu, B.A, L.L.B,**
**Advocate for petitioner/plaintiff**
**Piler- 517214**

**గూడూరు Prl. జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. No. 343 / 2022**
Andhra Pragathi Grameena Bank, Thikkavaram Branch,
Rep. by its Manager, ....వాది
Vs
Pokapudi Murali and another ....ప్రతివాదులు
To
**D1**. Pokapudi Murali, S/o Lakshmaiah, Teacher, MPP School, Vaddikandriga Village, Chillakur Mandal, Tirupati Dist.
**D2**. Pigilam Subba Rao, S/o Venkata Krishnaiah, Teacher, MPP School, Yeruru Village, Chillakur Mandal, Tirupati Dist.
పై నెంబరులోని వాది తన లోను బాకీ రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు చేసినందున ప్రతివాదుల నోటీసుకు గాను తేది. 21-08-2023న వాయిదా వేసియున్నారు. కావున పై నెంబరు దావా విషయమై ప్రతివాదులకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు ఎదుట పై తేదిన ఉదయం 10.30 గం॥లకు హాజరై తెలుపుకోవలసినది. లేని యెడల ఎక్సేపార్టీగా తీర్మానించబడును.
**ఇట్లు,**
**టి. రఘురామి రెడ్డి,**
**వాది తరపున న్యాయవాది, గూడూరు.**

## పూడికతీతను వేగవంతం చేయండి

**తిరుపతి టౌన్ :** పులికాట్ ముఖద్వారం పూడికతీత ప్రక్రియను వేగవంతం చేయాలని తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గం మంత్రిత్వ శాఖ జాయింట్ కార్యదర్శి భూషణ్‌కుమార్‌తో భేటీ అయ్యారు. పులికాట్ ముఖద్వారం ఇసుక మేటలు వేసి పూడిపోవడంతో ఎండాకాలం సరస్సుల్లో నీటిమట్టం తగ్గి చేపల వేట లేక జీవనోపాధి కోల్పోతున్నారన్నారు. తాత్కాలికంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా ప్రతిపాదిత అంచనా మొత్తం128.80 కోట్ల మొత్తంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భారత ప్రభుత్వం సరి సమాన మొత్తం వెచ్చించనున్నాయి. త్వరలో కేంద్ర బృందం మరోమారు అధ్యయనం చేసేందుకు త్వరలో రానుందని ఎంపి తెలిపారు.

## జిల్లా రవాణాశాఖాధికారిని కలిసిన సునీల్ చక్రవర్తి



**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** రాష్ట్ర రవాణాశాఖ సభ్యులుగా నియమితులైన సునీల్ చక్రవర్తి మంగళవారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని ఆర్టీవో కార్యాలయంలో జిల్లా రవాణాశాఖాధికారి సీతారామరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సునీల్ చక్రవర్తికి జిల్లా రవాణాశాఖ అధికారి సీతారామరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, కుసుమ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 1 నుండి 31 వరకు శ్రీవారి పుష్కరిణి మూత

**తిరుమల :**తిరుమలలో శ్రీవారి ఆలయం వద్ద గల పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేపట్టేందుకు ఆగస్టు 1 నుండి 31వ తేదీ వరకు పుష్కరిణిని మూసివేస్తారు. ఈ కారణంగా నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. పుష్కరిణి మరమ్మతుల కోసం మొదటి పది రోజుల పాటు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పది రోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే పూర్తి చేస్తారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా సిబ్బాల సుధాకర్

**తిరుపతి సిటీ :** తిరుపతి నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా సిబ్బాల సుదాకర్‌ను ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక యూత్ హాస్టల్ ప్రాంగణంలో మంగళవారం ఆ సంఘం నగర సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు సురేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయిబ్రాహ్మణ సమస్యల పరిష్కారంలో కొత్త కమిటీ చొరవ చూపాలన్నారు. ఇటీవల కాలంలో తిరుపతి నగరంలో కొందరూ బెస్ట్‌ప్రైజ్ పేరుతో రూ.99కే కటింగ్, రూ.49కే షేవింగ్ అంటూ రకరకాల ప్రకటనలు చేస్తూ న్యాయబద్ధంగా సెలూన్ షాపులు నిర్వహించుకుంటున్న నాయిబ్రాహ్మణులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామ్‌నారాయణ, బుజ్జిబాబు, యుగంధర్, మహేష్, మునికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సృజనాత్మక విద్యాబోధన

**ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ:** తరగతి గదిలో విద్యార్థులకు సజనాత్మకంగా విద్యా బోధన చేపట్టాలని 23 యాలని ఎంఈవో రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం బీఎన్‌కండ్రిగ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో తెలుగు బోధించే టీచర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

# సురక్షితంగా స్వదేశానికి బంగ్లాదేశ్ మహిళ

### మానవత్వానికి ప్రతిరూపం, ఎస్పి, 'శ్రీసిటీ పోలీసులు'

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

మానసిక పరిస్థితి మెరుగుపరై వైద్య సదుపాయాలు కల్పించి, ఆమె వివరాలను రాబట్టి స్వదేశానికి చేర్చడంలో పట్టు వదలని విక్రమార్కుడిలా ఎస్పి పి.పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు శ్రీసిటీ పోలీసులు మానవత్వాన్ని చాటారు. 2019లో బంగ్లాదేశ్ నుంచి భారత దేశానికి అజ్మీర్ దర్గా సందర్శనార్థం కుటుంబ సభ్యులతో రెహమాన్ అక్తర్ వచ్చి తప్పిపోయింది. పాస్‌పోర్టుతో సహా అన్నీ దారపోసుకుని, మానసిక వత్తిడికి లోనై మతిస్థిమితం కోల్పోయింది. ఆమెకు తెలియకుండానే ప్రయాణిస్తూ రాష్ట్రాలు దాటి శ్రీసిటీ పారిశ్రామికవాడ పరిసరాల్లోని అప్పయ్యపాలెం గ్రామానికి చేరుకుంది. మతిస్థిమితం లేని మహిళను శ్రీసిటీ సెజ్ సెక్యూరిటీ చీఫ్ రమేష్ గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మతిస్థిమితం కోల్పోయిన మహిళను కోర్టు అనుమతితో తిరుపతికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నంలోని మానసిక వైద్యశాలకు తరలించారు. మూడేళ్ల చికిత్స పొందిన అనంతరం ఆమె కోలుకుని తన సమాచారాన్ని తెలియజేసింది. బంగ్లాదేశ్ వాసిగా పేర్కొంది. ఇటీవల జిల్లా ఎస్పి పెండింగ్ కేసుల వివరాలను సమీక్షించిన సమయంలో బంగ్లాదేశ్ మహిళ కేసు వివరాలను తెలుసుకుని గుండె బరువెక్కి చలించిపోయారు. భారత విదేశాంగ శాఖ అధికారులను సంప్రదించి తనదైన శైలిలో విశేష కృషి చేశారు. ఆ సమయంలో ఎన్జీవోలు, విశాఖ మానసిక వైద్యశాల సిబ్బంది, కేంద్ర ఇంటెలిజెన్స్ అధికారుల సహాయంతో ఆ మహిళ వివరాలను ధ్రువీకరించుకుని, కేంద్ర అధికారుల ద్వారా బంగ్లాదేశ్ రాయబారి కార్యాలయానికి సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు హరిదాస్‌పూర్ వద్ద బంగ్లాదేశ్ అధికారులకు రెహమాన్‌అక్తర్‌ను ఆమె కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. ఆమెను స్వదేశానికి చేర్చడంలో విశేష కృషి చేసిన ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డిని, క్రైం అదనపు ఎస్‌పి విమలకుమారి, శ్రీసిటీ డిఎస్‌పి జగదీష్‌నాయక్, సిఐ భాస్కర్‌లను అభినందించారు.

# ఫీవర్ సర్వే లక్షణాలుంటే పరీక్షలు చేయాలి

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్:**

జిల్లాలో డెంగీ కేసులు నమోదవుతున్నాయని, ప్రస్తుతం జరుగుతున్న ఫీవర్ సర్వేలో జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేపట్టి చికిత్స అందించాలని కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై డివిజన్, మండల స్థాయి అధికారులతో వర్చువల్ విధానంలో నిర్వహించారు. డెంగీ, మలేరియా కేసులు నమోదు అవుతున్నాయని, ఫీవర్ సర్వే గత మూడు రోజులుగా వాలంటీర్, ఆశా , ఏఎన్ఎం లు చేస్తున్నా రన్నారు. పుత్తూరు పరిసరాల్లో సర్వే నిదానంగా జరుగుతోందని, ఎంపిడిఓలు పర్యవేక్షించాలన్నారు. ఐసిడిఎస్ అధికారులు రక్తహీనతగల గర్భిణులు, చిన్నపిల్లలపై దృష్టి పెట్టి పౌష్టికాహారం అందించాలన్నారు. కలెక్టరేట్ నుంచి డిఎల్‌డిఒలు సుశీలదేవి, ఆదిశేషారెడ్డి, పంచాయతీరాజ్ ఇంజినీర్ శంకర నారాయణ, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాల పనులను వేగవంతం చేయండి

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రాంతాలలో ప్రజల అవసరాల కోసం నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను వేగవంతంగా నిర్మించి పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయడంతోపాటు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ఈ భవనాలను వేగవంతం చేసి పనులను పూర్తిచేయాలని అన్నారు. బిల్లులకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ ఉండ కూడదని 15 రోజులు లోపల అన్ని పెండింగ్ బిల్లులు అప్లోడ్ చేయాలని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 231 భవనాలు నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయని వాటినీ వేగవంతం చేసేందుకు అవసరమైతే రుణాలు మంజూరు చేసి పూర్తి చేయించాలన్నారు. ఈసందర్భంగా మండలాలలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల గురించి అధికారుల నుంచి సమగ్ర నివేదిక ఇవ్వాలని అన్నారు. గ్రామీణ నీటిసరఫరాశాఖ ద్వారా జరుగు తున్న జలజీవన్ మిషన్ పనులు 9452 జరుగుతున్నాయని వాటిని వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. నిర్ణీత కాలవ్యవధి లోపల ఈ పనులను పూర్తి చేసి అప్పగించాలని అన్నారు. సిఎస్ఆర్, ఎంపి నిధులకు సంబంధించి జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని ఇంకా మంజూరు చేయాల్సి ఉంటే వాటిని వెంటనే మంజూరు చేసి ఆ పనులను ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పలుచోట్ల రోడ్లు కాలువలు మంచినీటికి సంబంధించిన మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ప్రతివారం సమీక్ష ఉంటుందని స్టేజీల వారీగా జరుగుతున్న పనుల గురించి నివేదికలు తప్పని సరిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఎస్ఇ శంకర్‌బాబు, ఆర్ అండ్‌బి ఎస్ఈ మధుసూదన్ రెడ్డి, డ్వామా పిడి గంగాభవాని, సహకారశాఖ అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో లక్షమందితో రజకుల నిరసన

**తిరుపతి సిటీ :** రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ త్వరలో లక్షమంది రజకులతో నిరసన సభ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్య సమాఖ్య అధ్యక్షులు అంజిబాబు తెలిపారు. స్థానిక యూత్ హాస్టల్ ప్రాంగణంలో ఆ సంఘం రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో రజకుల సమస్యలు పరిష్కరించాలని, రజకులను ఎస్‌సిల్లో చేర్చాలని కోరుతూ అలిపిరి- నారావారపల్లి పోరు యాత్రను నిర్వహించామన్నారు.. త్వరలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పేల లక్ష మంది అమరావతి వేదిక నిరసన సభను నిర్వహించి, పాలకులకు బుద్ధిచెబుతామన్నారు. ఈ సమావేశంలో మల్లిమొగ్గల ఉమాపతి, దేవా, బయ్యందప్ప పాల్గొన్నారు.

## భావోద్వేగ నియంత్రణపై శాస్త్రీయ అధ్యయనం జరగాలి

**ప్రజాశక్తి-క్యాంపస్:** విద్యార్థుల భావోద్వేగ నియంత్రణపై శాస్త్రీయ అధ్యయనం జరగాలని వీసీ ఆచార్య రాజారెడ్డి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని హోం సైన్స్, హ్యూమన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో "ఎమోషనల్ మేనేజ్మెంట్ త్రూ బిహేవియర్ టెక్నాలజీ" (భావోద్వేగాల నియంత్రణ) అనే అంశంపై ఒక్కరోజు వర్క్ షాప్ ను ఎస్వియూ సెనేట్ హాల్లో మంగళవారం నిర్వహించారు. ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో ఉద్వేగ నిర్వహణ పెద్ద పాత్ర పోషిస్తుందని, ఈ డిజిటల్ యుగంలో ఉద్వేగాలు నియంత్రణ - దాని పరిణామంపై పరిశోధన జరగాల్సిన అవసర ముందని అన్నారు. ఎస్వీయూ గౌరవ డాక్టరేట్ గ్రహీత డా.ఇండ్ల రామసుబ్బారెడ్డి, డా. సుచరిత, డా. అనూరాధ, డా. స్వరూపరాణి, డా. కోలా మంజుల, డా.నీరజ, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-క్యాంపస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ బయో కెమిస్ట్రీ విభాగం నిర్వహించ తలపెట్టిన" అడ్వాన్సెస్ ఇన్ బయోకెమిస్ట్రీ" అనే అంశంపై జరగబోయే జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, సిడిసి డీన్ ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు, సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ ఓపీఎస్ రెడ్డి సమక్షంలో విడుదల చేశారు. కార్యక్రమానికి కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఎస్వీయస్ మూర్తి వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ ఓపీఎస్ రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రస్తుత పరిశోధకులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం. బాలాజీ, డాక్టర్ సుభాన్ అలీ మహమ్మద్, డాక్టర్ ఎం. వెంకటస్వామి, ప్రదీప్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహరిపురం విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-విజయపురం:** మండలంలోని శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న కేశవ వర్మ, పాండు నాదయ్య, భాను, భావ నప్రియలు ప్రతిభ చూపి రసాయన శాస్త్రం సదస్సుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ మంగళవారం తెలియజేశారు. ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు తిరుపతి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కేంద్రంలో రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ (యూకె) వారి ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలు, ఉపన్యాసాలలో విద్యార్థులు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపికపై ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## రాజారెడ్డికి ఘన సన్మానం

**ప్రజాశక్తి-గూడూరు :** గూడూరు ఆర్టీసీ డిపోకు విచ్చేసిన నూతన డైరెక్టర్ రాజారెడ్డికి డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ పల్లం కృష్ణయ్య, ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర డైరెక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంస్థను రాష్ట్ర ప్రభుత్వంలో కలిపి ఉద్యోగులకు ఎంతో మేలుచేశారన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలను సైతం విడుదల చేశారన్నారు. అనంతరం డిపోలోని ఉద్యోగ సంఘాలు, కార్మికులు కలిసి ఆయన్ను ఘనంగా సన్మానం చేశారు. డిపో మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ పల్లం. కష్ణయ్య, గ్యారేజ్ సూపర్‌వైజర్ అహ్మద్, ట్రాఫిక్ సూపర్ వైజర్ మస్తానయ్య, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు నూతన భవనాలు ప్రారంభం

**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** మండల కేంద్రం, బైరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నూతన భవనాలు, స్థానిక సచివాలయ భవనం-1, 2, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనం, గంగినాయన పల్లి సచివాలయ భవనం, బైరెడ్డి పల్లి, దేవదొడ్డి వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు నూతనంగా నిర్మించారు. ఈ నూతన భవనాలను నేడు ప్రారంభించనున్నట్లు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కష్ణమూర్తి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మండలంలో అభివృద్ధి పనులు బాగా జరిగాయని, ఏ పార్టీ చేయలేని విధంగా ప్రతి పంచాయతీకి నూతన ప్రభుత్వ భవనాల వర్షం కురిపిస్తున్నారని తెలిపారు. మండలంలోని 21 పంచాయతీల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలు, సచివాలయ భవనాలు నూతనంగా నిర్మించి, వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రైతులు మెచ్చుకునేలా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయ్యేలా ప్రజలు సహకరించాలని తెలిపారు. మొగసాల కుటుంబీకులకు మండలంలోని ప్రజలు ఇంతవరకు ఇచ్చిన గౌరవాన్ని అలాగే కొనసాగించాలని, మా అండదండలు ఎప్పుడూ మండల ప్రజలకు ఉంటాయని, నేడు జరగబోయే వివిధ భవనాల ప్రారంభోత్సవానికి మండల ప్రజలందరూ ఆహ్వానితులేనని తెలిపారు. ఈ

ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న వివిధ భవనాలు

కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ రెడ్డప్ప, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటే గౌడ, వైస్ ఎంపీపీ రూపా జై కుమార్, నారాయణస్వామి ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్నట్లు, ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 'ఆ భూమిపై సర్వహక్కులూ మావే'

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి మండలం నారాయణపురం పంచాయతీ గుంటకిందపల్లి రెవెన్యూ దాఖలా సర్వే నంబర్ 8/1లో ఉన్న 2.95 ఎకరాలు, 8/3లో ఉన్న 2.98 ఎకరాల దరఖాస్తు భూమిపై సర్వహక్కులు తమకే ఉన్నాయని టీఎంపీ కండ్రిగకు చెందిన వెదురు పరమేశ్వరి తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రైతు భరోసా ఫలాలు అందుతున్నాయని చెప్పారు. పరమేశ్వరి, ఆమె భర్త వెంకటేష్ ఆచారి మంగళవారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించి వివాదాస్పదమవుతున్న గుంటకింద పల్లి భూములపై వివరణ ఇచ్చారు. తమ వద్ద ఉన్న ఆధారా లను మీడియాకు చూపించారు. తాను ఎస్సీ కులమునకు చెందిన వారమనీ, వెంకటేష్ ఆచారిని కులాంతర వివాహం చేసుకున్నట్లు తెలిపారు. బతుకుదెరువు కోసం టీఎంపీ కండ్రిగ యానాది కాలనీలో తలదాచుకుంటున్నామనీ, కష్టప డగా వచ్చిన సొమ్ముతో భూమిని కొన్నట్లు వివరించారు. 2007లో గురవా రెడ్డి దగ్గర నుండి ఆ భూమిని కొన్నట్లు చెప్పారు. అప్పటినుంచి భూమిలో ఏదో

ఒక పంట వేస్తూనే ఉన్నామనీ, బోరు సౌకర్యం ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. అయితే గుంటకిందపల్లికి చెందిన కొందరు దళితులు అది తమ భూమి అంటూ, దొంగ పట్టాలు సష్టించుకున్నారంటూ తమపై విష ప్రచారం చేస్తున్నారని వాపోయారు. వారి వద్ద ఆ భూములకు సంబంధించి ఎలాంటి ఆధారాలున్నా న్యాయవరంగా తేల్చుకోవాలని సవాల్ విసిరారు.

## పార్టీని బలోపేతం చేయాలి

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుతో మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, ముని రామయ్యలు ప్రకాశం జిల్లా సంత నూతనలపాడులో మంగళవారం భేటీ అయ్యారు. శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, సూళ్లూరుపేట తిరుపతి నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితులపై మాజీ ఎమ్మెల్యేలు లోకేష్ బాబుకు వివరించారు. లోకేష్ బాబు ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు, అక్కడ రాజకీయ పరిస్థితులను ఆరా తీసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీలో అందరూ ఐక్యంగా సాగి పార్టీ నిర్ణయించిన అభ్యర్థులు గెలిచే విధంగా సమైక్యంగా కషి జరిగేలా పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలని లోకేష్ బాబు సూచించారు. పార్టీ శ్రేణులను ఏకతాటిపై తీసుకువచ్చి పార్టీ కార్యక్రమాలు చురుగ్గా జరిగేలా చేసి మినీ మేనిఫెస్టో ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లాలని లోకేష్ బాబు కోరారు.

## సీఎంను కలిసిన ఢిల్లీ బాబురెడ్డి

**ప్రజాశక్తి-తొట్టంబేడు:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరుపతి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కాపిరెడ్డి ఢిల్లీ బాబు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో ఘనంగా సత్కరించి, ముక్కంటి తీర్థప్రసాదాలను చిత్రపటాలను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను నవరత్నాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లి మరోసారి పార్టీ విజయానికి కృషి చేయాలని తిరుపతి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కాపిరెడ్డి ఢిల్లీ బాబు రెడ్డికి సీఎం జగన్ సూచించారు.

# విద్యతోనే ఉన్నత విలువలు

**ప్రజాశక్తి-గూడూరు రూరల్:** విద్యతోనే ఉన్నత విలువలతో కూడిన జీవితాన్ని గడపవచ్చని ఆర్డీవో కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం గూడూరు మండలం కొమ్మనేటూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా స్కూల్ కు పంపాలన్నారు. ముఖ్యంగా బాలికా విద్యను ప్రోత్సహించాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ యామిని, ఎంపీటీసీ గడ్డం సహదేవ్, కందలి సర్పంచ్ గోపాల్, సర్పంచ్ పాలెపు వెంకటమ్మ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నగరి:** పరిపాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రను తిరగరాస్తున్నారని మంత్రి ఆర్కేరోజా అన్నారు. మంగళవారం మండలంలోని అడవికొత్తూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కులధ్రువీకరణ పత్రాలు 232 మందికి, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 251 మందికి, బియ్యం కార్డులు 91 మందికి, ఆధార్ సర్వీస్ల నమోదు 99 మందికి మొత్తంగా 733 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

**ఓజిలి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం అని కురుగొండ మాజీ సర్పంచ్ ఆరణి దిలీప్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కురుగొండ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీలక్ష్మి, ఎంపీడీవో రజనీకాంత్, తహశీల్దారు శివరామ సుబ్బయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.

**గూడూరు టౌన్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు అన్ని దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని వైసీపీ కేంద్రపాలక మండల సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గూడూరు రెండో పట్టణంలోని 20వ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ వైసీపీ అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోడూరు కల్పలత మీరారెడ్డి, గూడూరు పట్టణ సచివాలయాల కన్వీనర్ రాఘవరెడ్డి, వార్డు సచివాలయ కన్వీనర్ షేక్ సుభాన్, మందపాటి శ్రీనివాసులు(వాసు యాదవ్), భీమారపు నరసయ్య, రెండవ పట్టణ సీఐ వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

**వరదయ్యపాలెం:** వరదయ్యపాలెం పంచాయతీలోని సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్ బాబు, వైసీపీ మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి, జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పద్మావతి, సర్పంచ్ జ్యోతి, చిన్న పాండూరు వైస్ సర్పంచ్ మహేంద్ర, యూత్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ యాదవ్, సోషల్ మీడియా కో కన్వీనర్ శోభన్ యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

**పుత్తూరు టౌన్:** సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం అని రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా సోదరులు రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కష్ణ సముద్రం సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరమ్మ, ఎంపీపీ మునివేలమ్మ, రామసముద్రం సర్పంచ్ కుమారస్వామి, కష్ణసముద్రం సర్పంచి దయ, ఎంపీటీసీ సభ్యురాలు అరుణ ప్రభు, సచివాలయ కన్వీనర్లు దినేష్ యాదవ్, పురుషోత్తం, జ్ఞాన సెల్వ కుమార్, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

తడలో మాట్లాడుతున్న నెల్లూరు జిల్లా జడ్పీ ఛైర్మన్ అరుణమ్మ

**బుచ్చినాయుడుకండ్రిగ:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందరికీ సమన్యాయం చేస్తున్నారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. పార్లపల్లెలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఆరని విద్యానాథరెడ్డి, వైస్ ఎంపీపీ మునికష్ణారెడ్డి, ఎంపీడీవో డీవీ నరసింహారావు, తహశీల్దారు భార్గవి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**తడ:** మండల కేంద్రంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నెల్లూరు జిల్లా జడ్పీ ఛైర్మన్ అరుణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల చెంతకు చేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అమోసుబాబు, తహశీల్దారు కటారి జయజయరావు, ఎంపీపీ రఘు, సర్పంచ్ ఆర్ముగం, జడ్పీటీసీ సభ్యురాలు ఇందుమతి, ఎంపీటీసీ తేజోమునీ, వైస్ ఎంపీపీలు రమేష్, వెంకటేష్, నాయకులు ఆర్కే సుందర్‌రెడ్డి, కోదండం, పూడి సర్పంచ్ పరమశివంరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు ఉచ్చూరు మునస్వామిరెడ్డి, శశికుమార్, చిన్నప్పన్ తదితరులు పాల్గొన్నారు.

**నాయుడుపేట:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష పథకం అమలు చేస్తున్నారని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం భీమవరం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నెలవల మమత, రెడ్డి డెవలప్మెంట్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కట్టా సురేఖరెడ్డి, డీఎల్‌డీవో వెంకట్రావు, ఎంపీడీవో శివప్రసాద్, నాయకులు, వాలంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆర్సీపురంలో..

**సోమల:** స్థానిక సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష గ్రామ సభను మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులతో నిర్వహించారు. గ్రామసభలో ఇదివరకే పంచాయతీ సిబ్బంది నిర్వహించిన సర్వే ద్వారా రిజిస్టర్ చేసుకున్న పలువురికి ధ్రువపత్రాలను అందజేశారు.

**కార్వేటినగరం:** రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎంఎం విలాసం, ఆర్కేవీబీ పేట సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలను ఆ పంచాయతీ సర్పంచ్‌లు పవనకుమార్, జ్యోతి, దివ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్ రాజు, ఎంపీడీఓ మోహన మురళీ, ఈవోపీఆర్డీ లక్ష్మీపతి, ఎంపీటీసీ దేశమ్మ, మాజీ దొరస్వామి, కార్యదర్శులు జయప్రకాష్ పాల్గొన్నారు.

**పెద్దపంజాణి:** రాష్ట్ర సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాలకు జగనన్న సురక్ష పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, నాయకులు శంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజు పల్లి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ నర్సద నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎంపీటీసీ క్రిష్ణప్ప, కరసనపల్లి మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, అంజలి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం..ఆదరించండి: ఎమ్మెల్యే

లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేశామని, రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. మంగళవారం మండలం లోని ముత్తుకూరు పంచాయతీ పరిధిలోని బ్రాహ్మణపల్లి, లింగాపురం పంచాయతీలోని గ్రామాలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వం నుండి మంజూరైన బ్రౌచర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుష్మ కీర్తి, కన్వీనర్ బాగారెడ్డి, ఎంపీపీ రెడ్డప్ప, నాయకులు వెంకటరత్నం పాల్గొన్నారు.

**వెదురుకుప్పం:** మండలంలోని పచ్చికాపల్లంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా, లేవా అని అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలలో జోష్ నింపేందుకు ఆయన విజిల్ వేశారు. దీంతో కార్యకర్తలందరూ ఉత్సాహంతో ముందుకు సాగారు. కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల సహకారం ముఖ్యం

రాజకీయ పార్టీల నేతలతో సమీక్షిస్తున్న డిప్యూటీ కలెక్టర్ భవాని

**ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు:** ఓటర్ల జాబితా తయారీపై నియోజక వర్గంలోని ఆరు మండలాల వివిధ రాజకీయ పార్టీల నాయకుల సహకారం ముఖ్యమని డిప్యూటీ కలెక్టర్ భవాని కోరారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో డిప్యూటీ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్, బూత్ లెవెల్ ఆఫీసర్ లేకుండా ఓటరు లిస్ట్ వెరిఫికేషన్ చేయడానికి వెళ్లకూడదని మండల టిడిపి అధ్యక్షులు స్వామిదాస్, క్లస్టర్ కన్వీనర్ శివ ప్రసాద్ డిప్యూటీ కలెక్టర్‌ను కోరారు. దీంతో డిప్యూటీ కలెక్టర్ సానుకూలంగా స్పందించి బీఎల్వోలు అన్ని పార్టీల బీఎల్వోలను పెట్టుకొని మాత్రమే వెరిఫికేషన్ చేస్తారని, అలా చేయకుంటే బీఎల్వోలపైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి

**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలును చిత్తూరు జిల్లా జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నమోదు చేసిన రికార్డులను పరిశీలించిన అనంతరం స్థానిక కార్యాలయ సిబ్బందితో జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్షా పథకం, వైస్సార్ గృహ నిర్మాణ పథకాలపై సమీక్ష చేసి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు.

## ఘర్షణలు సృష్టిస్తున్న వైసిపి నాయకులు

విలేకరుల సమావేశంలో పాల్గొన్న దళిత సంఘ నాయకులు, గ్రామస్థులు

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** ప్రశాంత గ్రామాల్లో వైసిపి నాయకులు ఘర్షణలు సృష్టిస్తున్నారని దళిత సంఘ నాయకులు స్వామిదాస్, విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని నల్లగాంపల్లి గ్రామంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శుక్రవారం గ్రామంలో వైసిపి నాయకులు ప్రభు నాయుడు ఆధ్వర్యంలో గ్రామంలోని దళిత సోదరులకు ఘర్షణలు సృష్టించడంతో టిడిపికి చెందిన దినకర్‌కు తీవ్ర గాయాలై వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకొని తిరిగి వచ్చాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకుండా ఘర్షణ సృష్టించిన వారికి ఒత్తాసుపలుకుతున్నారని వాపోయారు. కార్యక్రమంలో గ్రామస్తులు, విజయ్ కుమార్, సంపత్, మనోహర్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోల్డ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ ఎల్ రాజారెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీఈవో, రైతులు

**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని కామిరెడ్డి వారి పల్లి గ్రామ సమీపంలో కోల్డ్ స్టోరేజ్ ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్‌ను చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో మంగళవారం ప్రారంభించారు. రూ. 3.78 కోట్లతో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ విజయవాడ వారి ఆపరేషన్ గ్రీన్ అనే పథకం ద్వారా నిర్మించడం జరిగిందని, రైతులు పండించిన కూరగాయలు ఇతర పంటలను ప్రైమరీ ప్రాసెసింగ్ కేంద్రంలో గ్రేడ్ వారీగా మిషనరీ ద్వారా విభజించడం, కోల్డ్ స్టోరేజ్ నందు రైతులు పండించిన పంటలు కూరగాయలు భద్రపరచడం చేయవచ్చునని సీఈవో ఎస్ ఆర్ బాబు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళారీ వ్యవస్థను అరికట్టడం, గిట్టుబాటు ధర కల్పించడం, ప్రత్యక్షంగా 20 మందికి ఉపాధి, పరోక్షంగా 2000 మంది రైతులకు లబ్ధి చేకూర్చడం ముఖ్య ఉద్దేశం అని, రాబోయే రోజుల్లో సోమల మండలం మొత్తం విస్తరింప చేయబోతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ ఎల్ రాజారెడ్డి, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా నిమ్మాళమ్మ దేవత ఊరేగింపు

**ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు:** మండలంలోని వీరకనెల్లూరు వద్ద గల శ్రీ కరుమారి నిమ్మాళమ్మ దేవత ఊరేగింపు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం అంబళ్ళు పోసి, సాయంత్రం పొంగళ్ళు పెట్టి మహిళలు పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి వివిధ రకాల పూలహారాలతో అలంకరణలు చేసి గ్రామ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో వీరకనెల్లూరు పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం అర్ధరాత్రి ఊరేగించారు.

# రోజాను కలిసిన సినీ నటి రమ్యకృష్ణ

**ప్రజాశక్తి-నగరి:** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్.కె.రోజాను ఆమె స్నేహితురాలు, ప్రముఖ సినీ నటి రమ్యకృష్ణ మంగళవారం నగరిలోని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి తిరుగు ప్రయాణంలో నగరిలోని మంత్రిని కలిశారు. దీంతో రమ్యకృష్ణను రోజా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పుత్తూరు, నగరి మునిసిపాలిటీ, నగరి, పుత్తూరు, వడమాలపేట, నింద్ర, విజయపురం మండలాలకు చెందిన ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధుర మీనాక్షిగా నేత్రదేవత

**ప్రజాశక్తి-నగరి:** ఆడి పూజల్లో భాగంగా నేత్రదేవత దేశమ్మను మధురమీనాక్షిగా అలంకరించారు. ఆడి మంగళవారం అమ్మవారికి ప్రత్యేకం కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరి సింది. ఆలయానికి విచ్చేసిన భక్తులు పొంగళ్లు పెట్టి అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ముందున్న అమ్మవారి పాదుకల వద్ద పొంగళ్లు ఉంచి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులను నియంత్రించడానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. భక్తులు అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థం కళ్లలో చల్లుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వేణుబాబు, ఈవో మునికృష్ణయ్య, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయకమిటీ మాజీ చైర్మన్, కౌన్సిలర్ దయానిధి ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు తెలుగులో శిక్షణ

**ప్రజాశక్తి-నగరి:** నగరి, నింద్ర, విజయపురం మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు మండలంలోని ఎం.కొత్తూరు సీఆర్సీ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి సందర్శించారు. తెలుగు భాషకు సంబంధించి ఇస్తున్న శిక్షణను పూర్తిగా అవగతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక కష్టాలు తీరుతాయి

కరపత్రాలతో అవగాహన కల్పిస్తున్న టీడీపీ మహిళా కార్యకర్తలు

**ప్రజాశక్తి-పుంగనూరు:** రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్థిక కష్టాలు తీరుతాయని తెలుగుదేశం పార్టీ నాయకుడు మాధవరెడ్డి అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన మహాశక్తి కార్యక్రమాన్ని మండలంలోని మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మహిళలకు ప్రవేశపెట్టిన మహాశక్తి కార్యక్రమం పురస్కరించుకొని మండలంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి ఆదేశాల మేరకు రాగనిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ

ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న ఎంఈవో నాగేశ్వరరావు

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** అధునాతన విద్యను అందిపుచ్చుకునేందుకే శిక్షణ తరగతులు అని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 రమేష్ బాబు, ఆర్పీలు మమత, షబానా, ప్రసాద్ బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాల పంపిణీ

విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు

**ప్రజాశక్తి-సోమల:** మండల కేంద్రమైన రామసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వాసవి వనిత క్లబ్ రామసముద్రం వారిచే 100 నోట్ పుస్తకాలను, మిఠాయిలను ఉచితంగా పంపిణీ చేశారు. వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ అధ్యక్షురాలు గాయత్రి ఆదేశాల మేరకు నోట్ పుస్తకాలను పంపిణీ చేసినట్టు ప్రెసిడెంట్ పూర్ణిమ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థులు కూడా సేవా భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. వాసవి మహిళా క్లబ్ సెక్రటరీ జయలక్ష్మి, ట్రెజరర్ శరణ్య, సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా పాలేటి అమ్మవారికి పూజలు

**ప్రజాశక్తి-సోమల:** మండలంలోని నెల్లిమంద పంచాయతీలో జిల్లాలోనే అత్యంత వైభవంగా నిర్వహించే నెల్లిమంద పాలేటి అమ్మవారి తిరునాల ఈనెల 30, 31వ తేదీలలో ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు నిర్ణయించారు. మంగళవారం పాలేటి అమ్మవారు, పోతుల రాజు విగ్రహాలను ఎగువ పల్లె దళితవాడలో ఊరేగించగా భక్తులు అమ్మవారికి కర్పూర హారతులు అందజేసి మొక్కులను తీర్చుకున్నారు. పాలేటి అమ్మవారి తిరునాల ఏడాదికి రెండు సార్లు నిర్వహిస్తారు. గత వారం ఓ వర్గం వారు జాతర నిర్వహించగా, ఇప్పుడు మరో వర్గం వారు జాతర నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.

## భానుప్రకాష్‌కు చిత్రపటం

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** తెలుగు మహా సభలకు అమెరికా పర్యటన ముగించుకుని నగరి నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్‌ను మంగళవారం పుత్తూరు నాయకులు కలిసి చిత్రపటాన్ని అందించారు. రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ డీజీ ధనపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్ పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం

**తిరుపతి సిటి:** ప్రముఖ పారిశ్రామిక వేత్త, కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్, డాక్టరు వైఎస్ఆర్ ప్రజా ప్రస్థానం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టరు పిసి.రాయల్ జన్మదినం సందర్భంగా వేలాది మంది పేదలకు వస్త్రదానం, అన్నదానం నిర్వహించారు. స్థానిక క్రైమ్ పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న గాంధీభవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాదీ తన పుట్టిన రోజున వేడుకలు కాకుండా పేదల మధ్య జరుపుకోవడం సంతోషకరమన్నారు. దాదాపు 1000 మందికి అన్నదానం, వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీభవన్ అధ్యక్షులు వెంకటముని, తిరుపతి కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబరు రుద్రరాజు శ్రీదేవి, కార్పొరేటర్లు రేవతి, కల్పన పాల్గొన్నారు. అలాగే రుయా ఆస్పత్రి ప్రాంగణంలోని శ్రీ పద్మావతి నర్సింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులకు వేలాది రూపాయల విలువ చేసే పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## భూమి ఆక్రమించారని పోలీసులకు వినతి

**ప్రజాశక్తి - బాలాయపల్లి :** మండలంలోని అలిమిల్లి గ్రామానికి చెందిన జగన్నాధం, లక్ష్మమ్మ సాగు చేసుకుంటున్న భూమిని మాజీ సైనికుడు పల్లం శ్రీనివాసులు నాయుడు ఆక్రమించారని మంగళ

వారం బాలాయపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 20 ఏళ్ల క్రితం చుట్టూ పుట్ట కొట్టుకొని వర్షాధార పంటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. బాలయ్యపల్లి గ్రామానికి చెందిన పల్లం శ్రీనివాసులు నాయుడు సైనికుడిగా విధులు నిర్వహించే సమయంలో ఐదు ఎకరాలు పొలం ప్రభుత్వం ఇచ్చింది. అయితే రిటైర్డ్ అయిన తర్వాత ఐదు ఎకరాలతో పాటు మరో నాలుగు ఎకరాలు ఆక్రమించడం జరిగిందని తెలిపారు. ఆ నాలుగు ఎకరాల్లో ఎకరా పొలం తనదని.. తనకు ఎటువంటి జీవనాధారం లేదని.. ఆ పొలము పైన ఆధారపడి జీవనం సాగిస్తున్నాను అని వాపోయింది. అధికారులే న్యాయం చేయాలని కోరింది. తనను బెదిస్తున్నాడని వాపోయింది.

## అనుమానాస్పద స్థితిలో చిరుత మృతి

**ప్రజాశక్తి-రామకుప్పం:** మండలంలోని నారాయణపురం తండా అటవీ శివార్లలో చిరుత పులి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మంగళవారం పశువుల కాపరులు గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. చిరుతపులికి దాదాపు ఏడు సంవత్సరాలు వయసు ఉంటుందని అటవీ శాఖ అధికారి చైతన్య కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ తీగలు అమర్చడంతో విద్యుత్ షాక్ తగిలి మతి చెందిందని అనుమానం వ్యక్తం చేశారు. మతి చెందిన చిరుత పులిని పోస్టుమార్టం నిమిత్తం కుప్పంకు తరలించి డాక్టర్ వెంకటేశ్వర్లు పోస్టుమార్టం నిర్వహించారు.

# ప్రతి కుటుంబానికి అభివృద్ధి పథకాలు

**ప్రజాశక్తి-దొరవారిసత్రం:** ప్రతి కుటుంబానికి అభివృద్ధి పథకాలను అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం పోలెంపాడు, దొరవారిసత్రం, కుప్పారెడ్డిపాళెం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా..లేదా అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు దువ్వూరు బాలచంద్రారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో శ్రీ చెంగాలమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, తహశీల్దారు గోపిరెడ్డి, ఎంపీడీవో సింగయ్య, ఏపీఎం పద్మావతి, అధికారులు, జడ్పిటిసి సభ్యులు రమేష్, నాయకులు మునస్వామినాయుడు, సురేష్ రెడ్డి, జమ్మలమనెయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీయూ ఆచార్యునికి అంతర్జాతీయ అవార్డు

**ప్రజాశక్తి - క్యాంపస్ :** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గణిత విభాగానికి చెందిన డాక్టర్ ఎ.సుధాకరయ్యకు అంతర్జాతీయ సంస్థకు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కాలర్స్ ఆయన ప్రతిభను గుర్తించి లైఫ్ టైం మెంబర్‌షిప్‌తో పాటు రీసర్చ్ ఎక్సలెంట్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్మనీకి చెందిన శాస్త్రవేత్త జార్జ్ కోటర్ 1870లో పవర్‌సెట్‌పై అధ్యయనం చేశారన్నారు. ఇందుకు అనుగుణంగా భారత్తో తాను ఎక్స్ పవర్ సెట్ అనే సూత్రాన్ని కనుగొనడం జరిగిందన్నారు. ఇందుకుగాను ఐఎన్ ఎస్ సి సంస్థ వాళ్లు లైఫ్ టైం మెంబర్‌షిప్ తో పాటు రీసర్చ్ ఎక్సలెంట్ అవార్డు అందించాలని వెల్లడించారు. ఈ సందర్భంగా

ఎస్వియు ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి గణిత విభాగానికి చెందిన ఆచార్య ఏ. సుధాకరయ్యను అభినందించారు.

# అందరి సహకారంతోనే వాకాడు అభివృద్ధి

**ప్రజాశక్తి-వాకాడు:** అందరి సహకారంతోనే వాకాడు అభివృద్ధి సాధ్యమని.. అధికారులు, నాయకులు సమన్వయంగా పనిచేయాలని ఎంపీపీ అనసూయమ్మ అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపీనాథ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రధానంగా తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని.. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని.. చెత్తలేని గ్రామాలను చూడాలన్నారు. జడ్పిటిసి రౌతు రామకృష్ణ అధికారుల తీరును ఉద్దేశించి మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ఎత్తిచూపిన టువంటి సమస్యలు ఎన్ని పరిష్కరించబడ్డాయో వివరించాల్సిన అధికారులు సమావేశం మధ్యలో వెళ్లిపోవడం వారి నిర్లక్ష్యం తెలియజేస్తుందన్నారు. సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్షులు

ప్రసంగం పూర్తికాకముందే అధికారులు గైర్హాజరవడాన్ని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో నరసింహారావు, వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు అజిత్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటరమణ, నాగభూషణమ్మ, నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

**ప్రజాశక్తి-క్యాంపస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ఉమాదేవి వ్యవస్థాపకత, వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని రేణిగుంటలోని స్వయం సహాయక సంఘ మహిళలకు మంగళవారం వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వ్యవస్థాపకత అంటే లాభనష్టాలకు అతీతంగా నూతన వ్యాపార ఆలోచనను ఆవిష్కరించడం, ఉన్న వ్యాపార ఆలోచనను అందుబాటులోని వనరులతో ఉత్పాదకతగా మార్చి ఆదాయాన్ని పొందడమన్నారు. కార్యక్రమంలో ఏపీఎం

నరసింహులు, సీసీలు ఇతర సిబ్బంది, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్ డాక్టర్ ఎం.ఇంద్రాణి, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీరామ్మూర్తి సేవలు చిరస్మరణీయం

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** వైసీపీ సీనియర్ నేత, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు కొండుగారి శ్రీరామ్మూర్తి పార్టీకి, కాపు సామాజిక వర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. కొండుగారి జయంతిని స్థానిక బేరి మండపం వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు, ఉత్తరాజి శరవణ కుమార్, పూల కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరిలో గడపగడపకు మన ప్రభుత్వం

**ప్రజాశక్తి-వెంకటగిరి:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు ప్రతి గడపకు అందాలనే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి అన్నారు. వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో మంగళవారం ఆయన గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు అర్హులై లబ్ధి పొందని వారిని గుర్తించి పథకాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ ఏరియా సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జగదీష్, 9వార్డ్ కౌన్సిలర్ కందటి కళ్యాణి, 19వ వార్డ్ కౌన్సిలర్ వహీదా తదితరులు పాల్గొన్నారు.

## చేనేత నైపుణ్యం కళాకారులకు సెంటర్ ఏర్పాటు

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** నారాయణవనం చేనేత క్లస్టర్ సముదాయ భవన నిర్మాణానికి, యంత్రాలను సమకూర్చి చేనేత నైపుణ్య కళాకారులకు కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని పీడీ ఏడీ జ్యోతి పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీలో చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు. సర్పంచి విరిత దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా మెప్మా ప్రాజెక్ట్ అధికారి ఏడి జ్యోతి పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మికులు నారాయణవనం, పుత్తూరు మండలాలలో క్లస్టర్ ఏర్పాటు చేసి నవీన నైపుణ్యాలను ఈ చేనేత కళాకారులకు నేర్పించి వారు తయారు చేసిన వస్తువుల అమ్మకాలు ఈ సెంటర్‌లో చేసుకోవచ్చన్నారు. కార్య క్రమంలో ఏడీడీఎల్ డైరెక్టర్ ఆర్.విజయకుమార్‌రెడ్డి, ఎపీడీ, ప్రభావతి, వైస్ ఎంపిపి మునస్వామిరెడ్డి, ఏపీఎం సుబ్బారెడ్డి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణులకు జగనన్న అండ

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** నాయీ బ్రాహ్మణులకు సీఎం జగన్ అండగా ఉంటారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. గిరిప్రదక్షిణ ప్రాంతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నాయీ బ్రాహ్మణులు నిర్మించుకున్న ఇళ్లను మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. మంచినీరు, కరెంటు, ఇంటి ధ్రువీకరణ పత్రాలు కావాలని నాయీ బ్రాహ్మణులు కోరడంతో వెంటనే మంజూరు చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాలనీలో ఇల్ల నిర్మాణం చేపట్టే వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందన్నారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీహరి, కంట ఉదయ్ కుమార్, ఆవుల శ్రీనివాసులు నారాయణ, చంద్ర, కిషోర్, శ్రీనివాసులు, వెంకటేష్ పాల్గొన్నారు.

# టిటిడి ఛైర్మన్ పదవిపై కాపుల ఆశ

## సిఎం జగన్‌కు హరిరామజోగయ్య లేఖ

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి త్వరలోనే మారుస్తారని చర్చ నడుస్తున్న నేపథ్యంలో, కాపు కులస్తులు ఛైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. కాంగ్రెస్ హయాం నుంచి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ హయాం వరకూ దాదాపు 15 ఏళ్లుగా టిటిడి ఛైర్మన్ పదవి కాపు కులస్తులకు ఇవ్వలేదన్న కినుక వారిలో ఉంది. 'రెడ్డి' సామాజికవర్గం అధికారంలోకి రావడానికి రాయలసీమలో బలిజలు ఎంతో ప్రయత్నాలు చేశారని, అయితే అధికారంలోకి వచ్చాక విస్మరించడం షరామామూలుగా మారిందని సిఎం జగన్మోహన్ రెడ్డికి సీనియర్ నేత హరిరామజోగయ్య రాసిన లేఖలో వివరించారు.

టిటిడి పాలకమండలి ఛైర్మన్‌గా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లపాటు జగన్మోహన్‌రెడ్డి సొంత బాబాయి వైవి సుబ్బారెడ్డి ఏకఛత్రాధిపత్యంగా ఏలుతూ వచ్చారు. అయితే ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బీసీలు గుర్తొచ్చారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని బీసీలను తమవైపు మళ్లించుకునేందుకు జగన్ వ్యూహం రచించారు. బిసి నేత, ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తిని ఈ పదవి వరించనుందని సోషల్‌మీడియాలో చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో కాపులు టిటిడి ఛైర్మన్ పదవిని తమకు కట్టబెట్టాలని చర్చ లేవనెత్తుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాపులు, బలిజలు, తెలగ, ఒంటరి కులాల జనాభాలో 22శాతంగా ఉన్న తమను గుర్తించాలని వారు పట్టుబడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఉన్నప్పటి నుంచి రాజశేఖర్‌రెడ్డి హయాం వరకు రాయలసీమ బలిజలకు న్యాయం జరగలేదన్నది వారి ఆవేదన. జగన్మోహన్‌రెడ్డి హయాంలోనూ తమను పట్టించుకోలేదని, ఇప్పటికైనా బలిజలకు గుర్తింపు ఇచ్చి టిటిడి ఛైర్మన్ పదవి కట్టబెట్టాలని వారు కోరుతున్నారు. ఎన్నికల్లో కాపులు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారని సీనియర్ నేత ఓ రకంగా హెచ్చరికగానే లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

# స్వపార్టీలో... రోజాకు' సినిమా'..!

## ఏకాకిగా మిగిలిన నగరి ఎంఎల్‌ఎ

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

ఆర్‌కె రోజా అందరికీ సినిమా చూపిస్తుంది.. అయితే ఆమె నియోజకవర్గంలో సొంత పార్టీలోని వారు ఆమెకు 'రాజకీయ' సినిమా చూపిస్తున్నారు. జిల్లాను శాసిస్తున్న ఓ మంత్రి ఆమెను రాజకీయంగా ఎదగనీకుండా మొదటినుంచి 'ఆమె'ను అణచివేస్తూనే వచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఆ మంత్రి తన అనుచరగణాన్ని తయారు చేసుకుంటూ, నగరిలోనూ ఆర్‌కె రోజాకు వ్యతిరేకంగా ఓ గ్రూపును సిద్ధం చేశారు. వారికి పదవులు, కాంట్రాక్టు పనులు, గ్రానైట్ తవ్వకాలకు అనుమతులు ఇస్తూ రాజకీయంగానే కాదు, ఆర్థికంగానూ అనుచరగణానికి 'అండగా' ఉంటూ 'గ్రూపులను' ప్రోత్సహిస్తున్నారు. ఈ కోవలోనే రెడ్డివారి చక్రపాణిరెడ్డికి శ్రీశైలం ట్రస్టు బోర్డు ఛైర్మన్‌గా అవకాశం ఇచ్చారు. అలానే నగరి మాజీ ఛైర్మన్ శాంతమ్మ భర్త కెజె కుమార్‌కు మంత్రికి తెలియకుండానే 17 హెక్టార్లలో మైనింగ్ అనుమతులు దక్కాయి. వైసిపిలోనే ఉంటూ తనకు వ్యతిరేకంగా రాజకీయాలు చేస్తున్న చక్రపాణిరెడ్డి, కెజెకుమార్ తదితరులపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సిఎం దృష్టికి పదేపదే తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. దీంతో రోజా చేసేదేమీ లేక నియోజకవర్గంలో నిస్సహాయంగా ఏకాకిగా ఉన్నానని తన సొంత అనుచరగణం ముందు వాపోవడం గమనార్హం. కొన్ని విషయాల్లో చక్రపాణిరెడ్డి, కెజెకుమార్‌లు ఫోన్ చేసి చెబుతుంటే సులభంగా జరుగుతున్నాయని, మంత్రిగా ఉండి సైతం మీ ద్వారా ఏ పనీ కావడం లేదని అనుచరులు ఆమె ముందు వాపోతున్నారు. దీంతో స్పందించిన ఆర్‌కె రోజా తాడోపేడో తేల్చుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దగ్గరగా భారీగా అనుచరగణంతో వెళ్లనున్నట్లు సమాచారం. ఏదిఏమైనా 'ఆ పెద్దాయన'ను కాదని మంత్రి ఆర్‌కె రోజా ఫిర్యాదులపై ముఖ్యమంత్రి స్పందిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

# నేడు తిరుపతిలో 'భళా బుట్ట భోజనం' ప్రారంభం

### కమ్మని విందుకు కేరాఫ్ సుబ్బయ్యగారి హోటల్

**ప్రజాశక్తి-తిరుపతి సిటి**

**అరవై ఎనిమిదేళ్ల చరిత్ర గల సుబ్బయ్య హోటల్ ఇప్పుడు తిరుపతిలో అడుగు పెట్టింది. కాకినాడ వెళ్తే తప్పకుండా సుబ్బయ్యగారి హోటల్‌లో భోజనం చేయాలని చెబుతారు. సుమారు ఆరు దశాబ్దాలుగా ఆహార ప్రియుల అభిమానం చూరగొన్న ఈ హోటల్ హైదరాబాద్‌లోనూ అడుగుపెట్టింది. మే 28న అమీర్‌పేటలోనూ కొత్త శాఖను ఆరంభించింది. ఇంతకు ముందే కూకట్‌పల్లి, మలక్‌పేట, కొండాపూర్‌లో శాఖలను ఏర్పాటు చేసింది. మరి.. ఈ హోటల్ ప్రత్యేకతలు ఏమిటో తెలుసుకుందామా!**

ప్రకాశం జిల్లా నుంచి కాకినాడకు వలస వచ్చిన సుబ్బయ్య 1950లో పది మందితో కలసి కాకినాడలో చిన్న మెస్ ఏర్పాటు చేశారు. అప్పట్లో ప్లేటు భోజనం కేవలం 50 పైసలకు విక్రయించేవారు. 1955లో ఈ మెస్‌ను 'శ్రీకష్ణ విలాస్' పేరుతో హోటల్‌గా మార్చారు. ఉభయ గోదావరి జిల్లాలోనే ఫేమస్ శాఖాహార హోటల్‌గా పేరొందిన ఈ హోటల్ హైదరాబాద్‌లో అడుగుపెట్టిన కొద్ది రోజుల్లోనే ఆహార ప్రియుల మనసు దోచుకుంది. ఈ హోటల్‌ను ఏర్పాటు చేసిన సుబ్బారావు కస్టమర్లను ఎంతో మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తూ కడుపు నిండా భోజనం పెట్టేవారు. దీంతో కస్టమర్లు ఆ హోటల్‌ను 'సుబ్బయ్య హోటల్' అని పిలిచేందుకే ఇష్టపడేవారు. చివరికి ఆ పేరే బ్రాండ్‌గా మారింది. 'సుబ్బయ్యగారి హోటల్'గా ఆహార ప్రియుల మనసు దోచుకుంటోంది.

**ఒక్కో ప్రాంతానికి ఒక్కో రుచి**

హైదరాబాద్‌లో తొలి శాఖను కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, రోడ్ నెం.4లో ప్రారంభించారు.

ఈ హోటల్ ఆంధ్ర వంటకాలకు పెట్టింది పేరు. ముఖ్యంగా పునుకుల కూర భలే రుచిగా ఉంటుంది. అలాగే.. ఇక్కడ బుట్ట భోజనం భలే ఫేమస్. రూ.315 పెట్టి బుట్ట భోజనం కొనుగోలు చేస్తే ముగ్గురికి సరిపోతుంది. ఇందులో 12 రకాల వంటకాలను ఇస్తారు. ఇక్కడికి వెళ్లే కస్టమర్లను సిబ్బంది మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తారు. రాగి గ్లాసుల్లో మంచి నీళ్లు ఇస్తారు. అరటి ఆకుల్లో వివిధ రకాల స్వీట్లు, పులిహోరా, పుదీనా రైస్, వెజ్ బిర్యానీ వంటివి వడ్డిస్తారు. బూరెల్లో నేయి వేసి మరీ ఇస్తారు. మీకు ఓపిక ఉండాలేగానీ...30 రకాల వంటకాలను ఒకేసారి రుచిచూడొచ్చు. చివర్లో తాగేందుకు చల్లని మజ్జిగా, కిల్లీ ఇస్తారు. తిరుపతి సుబ్బయ్య హోటల్ ధరల ప్రకారం. ఫుల్ మీల్స్ రూ.289, ఇందులో 30 రకాల వంటకాలను వడ్డిస్తారు. సింగిల్ మీల్స్ 8 రకాలు. బుట్టభోజనం 15 రకాలు. జీడిపప్పు బూరి, బిర్యానీ, పులిహోర, ముంత పెరుగు, బెల్లం గారెలు, గుత్తి వంకాయ, దొండకాయ, నేతి బూరెలతో పాటు సుమారు వివిధ రకాల గోదావరి రుచులను ఒకేసారి ఆస్వాదిస్తూ తినొచ్చు. పార్సిల్ రూ.399, నేడు తిరుపతిలో కూడా ఈ శాఖను ప్రారంభించనున్నట్లు ఆ హోటల్ తిరుపతిశాఖ మేనేజరు కృష్ణ 'ప్రజాశక్తి'కి తెలిపారు. రెస్టారెంట్, స్వీట్స్, బ్యాంకెట్ హాల్, ప్రీమియమ్ రూమ్స్‌తో నేడు తిరుపతిలోని పద్మావతిపురంలో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. ఇక్కడకు విచ్చేసి ఆహారప్రియులు, శ్రీవారి భక్తులు రుచులను ఆస్వాదించాలని కోరారు.

# 1న చంద్రుని దిశగా 'చంద్రయాన్-3

**ప్రజాశక్తి - సూళ్లూరుపేట**




ఇస్రో ఈ నెల 14 వ తేదీ ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రస్తుతం భూమి చుట్టూ తిరిగే ప్రక్రియలో భాగంగా నాలుగు రౌండ్లు పూర్తి చేసుకొని భారత కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు ఐదవ రౌండును ప్రారంభించింది. చంద్రయాన్-3 ముందుగా భూమి చుట్టూ ఐదు రౌండ్లు తిరిగిన తరువాత తన ప్రయాణాన్ని చంద్రుని వైపుకు మళ్ళిస్తుంది. భూమి చుట్టూ తిరిగే చివరి రౌండును ఆగస్టు 1 వ తేదీ రాత్రి 12 గంటలకు పూర్తి చేసుకొని తదుపరి చంద్రుని వైపుకు వెళ్లే ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. భూమి చుట్టూ తిరిగే చంద్రయాన్-3 చివరి రౌండ్ భూమికి దగ్గరగా 236 కిలోమీటర్లు భూమికి దూరపు కక్ష 1,27,609 కిలోమీటర్లు తిరిగిన అనంతరం చంద్ర కక్ష వైపుగా ప్రయాణం మొదలు పెడుతుంది.

# గుండ్లకండ్రిగలో ఆక్రమణలు తొలగింపు

**ప్రజాశక్తి- ఏర్పేడు:** మండలంలోని గుండ్లకండ్రిగ పంచాయతీలో ప్రభుత్వ భూమి ఆక్రమణలను అధికారులు తొలగించారు. రైతు భరోసా కేంద్రం గోదాము కోసం అధికారులు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన శ్రీధర్ నాయుడు, మునికృష్ణమనాయుడు, దామోదర్ నాయుడు ఆక్రమించారు. ఈ నేపథ్యంలోనే నిర్మాణాలు చేపట్టేందుకు రాత్రికి రాత్రే ఇసుక, సిమెంట్ రాళ్లను చేర్చారు. దీనిపై సర్పంచ్ జయముని కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో విన్నపించుకున్నారు. దీంతో జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, పోలీసులు సంయుక్తంగా ఆక్రమణల తొలగింపుకు పూనుకున్నారు. వీఆర్వో రాజశేఖర్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రాళ్ళను తొలగించారు. రైతు భరోసా కేంద్రం గోదాముకు కేటాయించిన భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### శ్రీసిటీలో మోండెలెజ్ ఇండియా అదనపు ప్లాంట్ విస్తరణకు

# సిఎం శంకుస్థాపన

- రూ.1600 కోట్ల పెట్టుబడి
- 500 మందికి పైగా ఉపాధి
- 18వేల మంది రైతులకు లబ్ధి

**ప్రజాశక్తి-వరదయ్యపాలెం**

శ్రీసిటీలోని మోండెలెజ్ ఇంటర్నేషనల్ అనుబంధ సంస్థ మోండెలెజ్ ఇండియా ఫుడ్స్ అదనపు ఉత్పత్తి కేంద్రంకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి, ఇతర అతిధులకు సాదర స్వాగతం పలికిన మోండెలెజ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ (సప్లయ్ చైన్) వెంకట్ వేనేపల్లి, ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, శంకుస్థాపన కార్యక్రమానికి సమయం కేటాయించినందుకు ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలిపారు. తమకు అద్భుతమైన మద్దతు, ప్రోత్సాహాన్ని అందించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని, శ్రీసిటీ యాజమాన్యాన్ని కొనియాడారు. శ్రీసిటీ ప్లాంట్ భారతదేశంలో తమ వ్యాపార వద్ధికి దోహదపడటమే కాకుండా, స్థిరత్వం, వైవిధ్యం, నూతన ఆవిష్కరణ రంగాలకు ఒక కీలకమైన ప్రదేశంగా నిలుస్తుంది అని వ్యాఖ్యానించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రూ.1,600 కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో యూనిట్‌ను విస్తరణకు వెళ్తున్న మాండెలెజ్ ఇండియా బందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని అన్నారు. కొత్త యూనిట్ ద్వారా 500 మందికి పైగా ఉపాధి అవకాశాలతో పాటు రాష్ట్రంలోని 18 వేల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టినందుకు మాండెలెజ్ ఇంటర్నేషనల్ ఇండియాకు సీఎం కతజ్ఞతలు తెలిపారు. కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు శ్రీసిటీ ఎండీ చేస్తున్న కషిని సీఎం అభినందించారు. ముఖ్యమంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సమయంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఇతర పలువురు పరిశ్రమల ప్రతినిధులు శ్రీసిటీలోని మాండెలెజ్ పరిశ్రమ ఆవరణలో నేరుగా కార్యక్రమాన్ని వీక్షించారు.

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా కలెక్టర్ వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, ప్రత్యేకించి సత్యవేడు నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే కొత్త మోండెలెజ్ ప్లాంట్ కు పునాది వేసినందుకు ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలిపారు.